
# ఇరుకు



'అన్నపూర్ణ'

ఎక్కౌంటెంట్ ప్రత్యేకించి కబురు పంపే వరకు తన సీటులోంచీ లేవలేదు జగదీశ్వర రావు. ఆవేళ ఫస్టు తారీఖు అనీ తెలుసు, తన కొలీగ్సందరూ సంతోషంగా జీతాలు అందుకోవటమూ చూశాడు. కానీ, సీటు లోంచీ లేవ బుద్ధి కాలేదు. జీతం ఎప్పుడు అందుకున్నా ఆ డబ్బు తన చేతిలో నిలిచేది కాదు. ఎటు దటే పోతుంది. మర్నాటికి రిక్తహస్తాలే మిగులుతయ్. 'ఏదో చేసిన అప్పులకు సరిపోతుంది రోజులు మామూలుగా గడిచిపోతున్నయ్!' అని ప్రతి నెల అందరితోపాటే కొంతలో కొంత తృప్తి ఫీలవుతూ జీతం అందుకొంటూండేవాడు.

అయితే ఈ నెల ఆ మాత్రం కూడా రాదు. ఇంట్లో వాళ్ళకు బట్టలు వగైరా కోసం – ఫెస్టివల్ అడ్వాన్సు తీసుకున్నాడు. ఆ వెంట తుఫాను రావటం, ప్రభుత్వం ఎఫెక్టెడ్ ఏరియాలో తన వుద్యోగస్థు లందరికి ఓ నెల జీతం అడ్వాన్సుగా ఇవ్వ సంకల్పించటంతో – పెండింగ్‌లో వున్న పాత బాకీలన్నీ చుక్తా చేయటంకోసం అదీ తీసుకున్నాడు. ఇపుడు అన్ని డిడక్షన్సూ పోగా చేతికి వచ్చేది కొద్ది మొత్తం. దాంతో ఏ బాకీ తీర్చాలో, ఏది ఆపు చెయ్యాలో – సమస్య. ఇంట్లో మనుషులూ, దినసరి ఖర్చులు – ఏవీ తగ్గటం లేదు మరి ...

అందుకే ఒక విధమైన నిరాశ నిస్పృహలు బయలుదేరాయి జగదీశ్వరరావులో అన్ని కోతలూ పడి వచ్చే జీతం అంటే అతడికి తగని మంట

చివరికి ఎక్కౌంటెంటే పిలువనంప టంతో తప్పదన్నట్టు లేచి వెళ్ళాడు.

"ఏమిటోయ్ జగదీశ్వర్రావు, నీకు జీతం అవసరం లేదంటే చెప్పు ... నే తీసుకొని వాడేసుకుంటాను ఈ నెల..." అని జోక్ చేసి – తనే పగలబడి నవ్వసాగాడు ఎక్కౌంటెంట్.

జగదీశ్వర్రావుకు మాత్రం నవ్వనేది రాక పోగా కోపం వచ్చింది ... కసిగ ఎక్విటెన్స్ రోల్ మీద సంతకం పెట్టి – డబ్బు తీసుకొని మౌనంగా ఇవతలకు వచ్చేశాడు అప్పటికి ఆఫీసు టైమ్ దాటిపోయింది కాబట్టి ఇంటిదారి పట్టాడు.

రోడ్డు మీదికి వచ్చాక మనసంతా చికాకు అనిపించి కాస్త కాఫీ త్రాగుదామని దగ్గరలో వున్న ఓ హోటల్‌కు వెళ్ళాడు కాని, అక్కడ కూర్చోవటానికి స్థలం లేదు! లాభం లేదని కొద్ది దూరం నడిచి మరో హోటల్ దగ్గరికి వచ్చాడు. అదీ నిండుగానే వుంది. కనీసం నిలబడే స్థలం కూడా లేదు!!

జగదీశ్వరావుకు ఆశ్చర్యం వేసింది ... టిఫిన్ చేసి కాఫీ త్రాగితే రూపాయిన్నర అవుతోంది. అలాంటిది పదేళ్ళ పసివాడి మొదలు పండు ముసలి వరకూ అందరూ హోటళ్ళలోపడి మెక్కేస్తున్నారు. ఇంట్లో తినేందుకు లేకనా? వుంటయ్, ఏవో. కానీ ఇంత రుచిగా వుండవ్...ఎంతైనా డబ్బు విలువ తగ్గిపోయింది. ఇక ఈ దేశం ఎలా బాగుపడుతుంది?


తర్వాత హోటల్, కాఫీ ఆశ వదులుకొని రోడ్డున పడ్డాడు తిరిగి... అలవాటు ప్రకారం నడిచి వెళ్దామంటే నీరసం అనిపించింది ఎందుకో... పోనీ బస్‌లో వెళ్తే పోతుంది అని 'స్టాపు'కు వచ్చాడు.

అక్కడా చాలామంది జనం వున్నారు... బస్‌లు వస్తున్నయ్. వెళ్తున్నయ్... ఆగు తున్నయ్. నిండు తున్నయ్. కదిలి పోతు న్నయ్... విశ్వ ప్రయత్నం చేసీ దేనిలో ఎక్కలేక పోతున్నాడు జగదీశ్వరరావు.

కొంతసేపటి తర్వాత "ఛీ... ఛీ... ఈ బస్‌లకోసం తిప్పలుబడే కంటే జాలీగ నడిచి వెళ్ళటమే మంచిది" అన్నాడు పైకి.

## సైన్సులో సరదాలు

# ప్రదక్షిణాలు చేసే పాము





ఈ గారడీ చెయ్యడానికి కావలసిన వస్తువులు : (1) దళసరి కాగితంలో నుంచి 6 అంగుళాల పదరం. (2) చివర రబ్బరు ఉన్న పెనిసిలు (3) సూది (4) దారపు బండి (5) డింబుల్. (6) కొవ్వొత్తి.


దళసరి కాగితంమీద బొమ్మలో చూపించినటు స్పైరల్ గీయాలి. చివర పాము తల కూడా గియ్యాలి!

కత్తెరతో గీతల వెంబడి కత్తిరించుకుంటూ పోవాలి.

దారపు బండి రంధ్రంలో చెక్కిన పెనిసిలు కొస బిగువుగా దూర్చాలి! పెనిసిలు రెండవ కొసని ఉన్న రబ్బరు ముక్కలో సూదిని బెజ్జం ఉన్న వైపు నిట్టనిలువుగా గుచ్చు. దర్జీలు సూది గుచ్చుకోకుండా వేలికి పెట్టుకునే "ధింబుల్" కాగితం మధ్యలో ఉన్న రంధ్రంలో దూర్చి, పెనిసిలు చివర సూది మొనమీద పెట్టు కాగితం పాము పెనిసిలు చుట్టూ కిందికి వేలాడుతుంది. దారపు బండిని బల్ల చివర నిలుచో పెట్టి, వెలిగించిన కొవ్వొత్తిని బొమ్మలో చూపించినటు దారపు బండికి దగ్గరలో – కాగితపు పాము అంటుకోనంత దూరంలో– ఉంచు. పాము పెనిసిలు చుట్టూ, మెలికలు తిరుగుతుంది. కొవ్వొత్తిని దూరంగా తీసుకుపోతే పాము ప్రదక్షిణాలు చేయడం మానేస్తుంది!

పాము ఇలా ఎందుకు ప్రద' చేస్తుంది? అగ్నిదేవుడు అంటే చేతనా?




భయమూ కాదు, భక్తీ కాదు.

కొవ్వొత్తి మండుతున్నప్పుడు మండగా మిగిలి పోయిన వాయువులు కొన్ని బయటికి పోతాయి మంట వల్ల వేడెక్కిన గాలి, ఈ వాయువులూ కలిసి పైకి ప్రయాణం చేస్తాయి. (వేడి గాలి తేలిక గనుక). వేడి గాలి పైకి వెడుతూ దారిలో అడ్డంగా ఉన్న కాగితాన్ని తోస్తుంది. స్పైరల్ కావడం చేత ఆ తోపుడుకి పాము గిరగిరా తిరుగుతుంది.

–డాక్టర్ మహీధర నళినీమోహన్

"నిజమేనండీ"– పక్కనే వున్న యువకుడు అందుకున్నాడు.

"మీ రెందాక ?"

"తర్వాత స్టేజీలోనే దిగాలి..."

నిండా రెండు పర్లాంగులు కూడా లేదు పక్క స్టేజీ! నడిచి వెళ్తే అయిదు నిమిషాలు కూడా పట్టదు. ఈ కాస్త దూరం కోసం ఇంతసేపు బస్‌లకోసం కుస్తీ పట్టటమా? ఇలాంటి వాళ్ల వల్లనే కదా సిటీబస్‌లా స్థితికి వచ్చింది?

ఉస్సూరంటూ అక్కణ్ణించీ బయలుదేరాడు జగదీశ్వరావు కాళీ డ్చుకొంటూ.

దారిలో సినిమాహాలు కనిపించింది. ఎలాగో మనసు బాగుండలేదు. సినిమాకు వెళ్తే? కాస్త రిలీఫ్‌గా వుంటుంది... వెళ్లి 'క్యూ'లో నిలబడ్డాడు వెంటనే.

బుకింగ్ ఎప్పుడు తెరిచారో, ఎప్పుడు మూశారో తెలియదు... టిక్కెట్లు అయిపోయాయి అన్నారు. అప్పుడే!... ఛీ...ఛీ... ఇక్కడా ఏదురేనా? విసుగ్గా ఇవతలకు వస్తుంటే "కుర్చీ టికెట్ కావాలా సార్, నాలుగు రూపాయలు" అంటూ ఒకడొచ్చాడు. రెండు రూపాయల టిక్కెట్టు నాలుగు రూపాయలా?... అతడొక్కడేకాదు మరి కొందరు కూడా అలా బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మేస్తున్నారు... దొడ్డిదారిన వీళ్లకు సరఫరా చెయ్యబట్టే శ్రమకోర్చి క్యూలో నిలబడ్డ వాళ్లకు టిక్కెట్లు ఇవ్వకుండా బుకింగ్ కట్టేసింది?!

ఔరా! ఏమి లోకం? ఏమి జనం?... ఎక్కడా ఖాళీ దొరకదు ఏదీ సరిపోవటం లేదు. తనవంటి సామాన్యుడి బతుకింతేలే అనుకొని భారంగా అడుగులు వేసుకొంటూ గూటికి చేరాడు.

తను వుండే ఇంటిని తలుచుకున్నా బాధ కలుగుతూంటుంది జగదీశ్వరావుకు చిన్న గది, ముందు కొద్ది వసారా– నెలాభై రూపాయలు అద్దె! తను భార్య, ఇద్దరు చిన్న పిల్లలు, తమ్ముడు– ఇంతను దిగరకాలి ఆ టిక్కీ గదిలో. తప్పనిసరి పరిస్థితుల్లో లాము ఎలాగోలా కాలం గడుపుతున్నారు ఆ యింట్లో. వర్షమైనా

**నెలకు రు. 1000 సంపాదించండి**
ఎలక్ట్రిక్ గైడు రు. 10, ఫొటోగ్రఫీ రు. 5, రేడియో గైడు రు. 10, వివాహపు జీవితము 100 బొమ్మలతో రు. 6, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 8, డ్రాయింగ్, పెయింటింగ్సు గైడు రు. 8, టైలరింగ్ & కట్టింగ్ రు. 6, 350 ఎంబ్రాయిడరి డిజైన్సు రు. 8, సబ్బు తయారీ రు. 5, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 12.
ప్రతి ఒక్కటి పోస్టేజి రు. 1—50.
**ILFA BOOK DEPOT ALIGARH 25**

**దేహపుష్టికి ఆరోగ్యానికి**
పండిత-డి గోపాలాచార్యులవారి
**జీవామృతం**
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
**ఆయుర్వేదాశ్రమం**
(ప్రైవేటు)లిమిటెడ్
మదరాసు 17.

## స్వయం ఉపాధి

ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు పనులను పోస్టుద్వారా నేర్చుకొని సులభముగా పనిచేసి సంపాదించవచ్చును. అన్ని రహస్యములు ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో నేర్పబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :
**KALAIMATHI NILAYAM**
**Nanjai Thalaiyur - 639204**
**TAMILNADU**




# ఇరుకు

చల్లైనా తమ్ముడు వసారాలోనే పడుకుంటాడు ఏ రోజూ.

ఆలోచిస్తూ యథాలాపంగా వచ్చిన జగదీశ్వరరావుకు లోపల చెల్లెలు వసంత కనిపించటంతో గుండె గుభిల్లు మంది. అయినా మర్యాదను మరిచిపోక, "సువ్వెప్పు డొచ్చావ్ చెల్లాయ్ ?... బావ కూడా వచ్చాడా?" అనడిగాడు.

"నేను మధ్యాహ్నమే వచ్చానన్నయ్యా... వారు రాలేదు" అని చెప్పింది చెల్లెలు.

"...అన్నయ్యగార్ని ఏదో ట్రైనింగు కోసం బొంబాయి పంపారట వాళ్ల కంపెనీ వాళ్ళు...మూణ్ణెల్ల వరకూ రారట... మరి ఆ మాట చెప్పవేం మరదలు మాణిక్యమా?" ప్రక్కనే వున్న జగదీశ్వరరావు భార్య పద్మ అంది.

బయటి వాతావరణం అంత చల్లగా వున్నా ముచ్చెమటలు పట్టాయి జగదీశ్వరరావుకు.

అయితే బావగారు తిరిగి వచ్చే వరకు — ఈ మూణ్ణెల్లు వసంత ఇక్కడే వుంటుందన్నమాట! ఇరుకు ఇల్లు, కొత్త జీతం — ఎలా గడుస్తుంది? ఎక్కడ అప్పుచెయ్యాలి? — ఆలోచనలు మనసును తినివేస్తుండగా "అలాగా" అని పొడిగా అని వూరుకున్నాడు.

జగదీశ్వరరావు తర్వాతది వసంత. ఆమె తర్వాతవాడు వెంకట్రావ్.

వసంతకు పెళ్లిచేశాక, జగదీశ్వరరావుకు వుద్యోగం దొరికాకె పోయారు తల్లిదండ్రి. మిగిలింది వెంకట్రావ్. అన్న చెప్పించినంత వరకు శ్రద్ధగా చదువుకొని ప్రస్తుతం వుద్యోగాన్వేషణలో వున్నాడు.

చలోక్తులు విసురుకొంటూ లోపల వంట చేస్తున్నారు వసంత, పద్మ, జగదీశ్వరరావు వరండాలో కుర్చీ వేసుకొని కూర్చొని వున్నాడు తల పట్టుకొని. పిల్లలు లోపలే ఆడుకుంటున్నారు.

ఈ లోగా వెంకట్రావ్ వచ్చాడు.

"ఏమి టన్నయ్యా అలా కూర్చున్నావ్?" అడిగాడు.

"ఏం లేదురా ... సరే గాని వసంత వచ్చింది చూశావా ?"

"అక్కయ్యను మధ్యాహ్నమే చూశాను."

"నువ్వెళ్లిన ఇంటర్వ్యూ ఏమైంది ?"

## లేనివాళ్ల గోడు !

కులాలెందుకు?
మతా లెందుకు?
డబ్బు లేనివాళ్ళు
అంటే... పేదోళ్ళు
అన్ని మతాలలోను
కులాలలోను వుంటారు !
అందుకే
కులమతాల ప్రసక్తి మానేస్తే
పేదోళ్ల కోసం పాటు పడవచ్చు
అని మాటవరసకి పెద్దలంటారు
అంతేగాని...
పేదోళ్లకోసం పోరాడేదెవరు ?
లేనివాళ్ల 'మొర' తీరేదెప్పుడు ?
— దినకరప్రసాద్.

"మామూలే అన్నయ్యా... ఆ పోస్టులు ముందే రిజర్వు అయిపోయాయిట ఏదోలోకం కళ్ళు తుడవటం కోసం ఆ ఇంటర్వ్యూ భాగోతం నడిపించారు."

నిజమే. అన్ని చోట్ల అవినీతి పెరిగిపోతోంది — లోలోపల అనుకున్నా "పోనీలే ... ఈవేళ కాకపోతే రేపు దొరుకుతుంది లేరా వుద్యోగం" అంటూ పైకి తమ్ముడికి ధైర్యం కలిగించటానికి ప్రయత్నించాడు.

"నాకో ఆలోచన కలుగుతోం దన్నయ్యా ... ఈ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలను, బోగస్ ఇంటర్వ్యూలను నమ్ముకొనే కంటే ప్రైవేటుగా దేనిలో ఒకదానిలో చేరిపోవటం మంచిదనిపిస్తోంది ... నువ్వు ఒప్పుకుంటే నేను ఈ వూళ్లో న్యూస్ పేపరు ఏజెంటు దగ్గర గుమాస్తాగా చేరాలనుకుంటున్నాను" అంటూ తన మనసులో మాటను బయట పెట్టాడు వెంకట్రావ్.

"అంటే ? ఇంటింటికీ తిరిగి పేపరు బట్వాడా చేయటమా ?"

"అదే అనుకో ... అయినా సైకిల్ వాళ్లే యిస్తారు ... ఎంతో కొంత జీతం ఇస్తుంది ... దీనికి రికమండేషనే ... ఓ స్నేహితుడి తండ్రి ద్వారా దీన్ని సంపాదిస్తున్నాను..."

అమ్మ నాన్న లేరని, వాడికి ఏ లోటూ రానియ్యకూడదని తను ఎంతో మురిపెంగా పెంచాడు తమ్ముణ్ణి ... చేతనైనంత వరకు చదువు చెప్పించాడు.

ఏదైనా మంచి ఉద్యోగం కుదిరితే వాడూ జీవితంలో స్థిరపడతాడని ఆశపడ్డాడు. కానీ, తన ఆశలు ఫలించేట్లు లేవు. ఇపుడు వాడు ఏదో చిన్న ఉద్యోగంలో చేరిపోతే భవిష్యత్తులో ఎలా ?...

"... చూద్దాంలే తొందర పడకు" అన్నాడు చివరికి.

భోజనాలయ్యాక, "వదినా! నాకూ వరండాలోనే పక్క వెయ్యి...తమ్ముడు కూడా అక్కడేగా పడుకొనేది ?" అంది వసంత.

"ఎందుకు చెల్లాయ్ వరండాలో ? ... చలేస్తుంది నువ్వు వదిన లోపల పడుకోండి. నేను బయట పడుకుంటాలే" అన్నాడు జగదీశ్వర్రావు సగం చచ్చి.

"ఫరవాలేదులే అన్నయ్యా" — వసంత పట్టు బట్టి బయటే పక్క వేయించుకుంది.

* * *

"ఏమండీ వసంత కూడా వచ్చింది ... మూడు నెలలుంటుందిట ... మీ తమ్ముడు, మీరు, నేను, ఇద్దరు పిల్లలు- ఈ ఒక్క గదిలో సరిపుచ్చుకోవటం ఎలాగండీ ?" — పడుకున్న తర్వాత తీరుబడిగా భర్తతో అంది పద్మ.

"ఈ ఊళ్ళో మిగతా అన్నింటిలానే ఇల్లు కూడా పెద్ద సమస్య పద్మా. అధమం ఏభై రూపాయలు పెట్టందే రెండు గదులున్న పోర్షను దొరకటం కష్టం. ప్రస్తుత పరిస్థితులూ బాగుండలేదు. తమ్ముడు ఏదో న్యూస్ ఏజెంట్ దగ్గర గుమాస్తాగా చేరతానంటున్నాడు. మరి మంచి ఉద్యోగం కుదిరేట్లు లేదు. పోనీ వాడందులో చేరితే ?"

"బాగానే వుంటుందండీ ... వేణ్ణీళ్ళకు చన్నీళ్ళలా మీకూ సహాయ పడుతుంది. ముఖ్యంగా మనకు ఈ ఇరుకు ఇల్లు గతి పోతుంది. మరిది జీతం పెట్టి ఓ మాంచి వాటా అద్దెకు తీసుకోవచ్చు."

నిజమే. ముందు ఇంటి సమస్య తీరాలి. అలా జరగాలంటే తమ్ముడు ఆ న్యూస్ ఏజెంటు దగ్గర గుమాస్తాగా చేరాలి ... "నీ యిష్ట ప్రకారమే చేరరా" అని వాడికి రేపు చెప్పేస్తే పోతుంది అనుకున్నాడు జగదీశ్వర్రావు.

కొంతసేపటి తర్వాత పద్మ ఉత్సాహంగా "ఏమండీ ఈ రెండు వేళ్ళలో మీ యిష్టం వచ్చింది పట్టుకోండి" అంది తన కుడి చేతిని ముందుకు జాపి.

"ఎందుకు ?"

"మీరు పట్టుకోండి. తర్వాత చెప్తాను" అంది.

తనకు దగ్గిర వేలు పట్టుకున్నాడు జగదీశ్వర్రావు. దాంతో నిస్సారపడి పోయింది పద్మ.

"అలా అయిపోయావేం పద్మా! ఇంతకూ నువ్వు మనసులో అనుకున్నది ఏమిటి ?" జాలిగా అడిగాడు జగదీశ్వర్రావు.

"ఈసారి మనకు మగపిల్లవాడేనండీ."

"అంటే?"

"ఉష్! అరవకండి... నాకు మళ్ళీ నెల తప్పింది!" అంది చిన్నగా.

జగదీశ్వర్రావుకు సంతోషమనిపించలేదు. మనసంతా అదోలా అయింది. పక్కకి తిరిగి పడుకున్నాడు.

"నేను చెప్పిన వార్త మీకు సంతోషంగా లేదా ?"

"లేదు పద్మా భవిష్యత్తును గురించి భయపెడుతోంది... పోయినసారి ఆపరేషన్ చేయించుకోమంటే ఇద్దరూ మగపిల్లలే... ఇంకొక్కసారికి చూడండి. ఆడపిల్లలంటే నాకు ఇష్టం అన్నావ్..."

"అన్నాను... ఆ ప్రకారమే అన్న మాటను నిలబెట్టుకుంటానండీ... ఈసారి మగపిల్లవాడైనా, ఆడపిల్లయినా— ఎవరు పుట్టినా ఆపరేషన్ చేయించుకుంటాను. పిల్లలెక్కువైతే మనలాంటి సామాన్యులు ఎన్ని ఇబ్బందులు పడాలో, ఎంత ఇరుకుగా కాలం గడపాలో నాకు మాత్రం తెలియదటండీ" అంది పద్మ

దాంతో జగదీశ్వరరావు మనసు ప్రసన్నమైంది. ఆనందంగా భార్యవైపు తిరిగాడు, 'రేపు' సమస్యను తాత్కాలికంగా మరిచి పోతూ.

పై వారమే!
సగంలో ముగింపు
ప్రారంభం!




నవజ్యోతి వారి సాహితీవనంలో తొలకరి కుసుమాలు

చెట్టూ-ఛాయా.. కోడూరి కౌసల్యాదేవి. 6.00
జలసూర్య .... అరవింద ....9.00
అవతలిగట్టు ... అరవింద ....9.00
పాషన్ ఫ్లవర్ .. ఆచంట ఉమాదేవి 6.00
రాధ ......., అంతరాలు ...., వియ్యాలు-కయ్యాలు. } పొన్నలూరి ... 10.00, 11.00, 8.00
పద్మావతి
సావేరి ... వాసిరెడ్డి .12.00
ప్రతీకారం ...సీతాదేవి .6.00
ప్రేమించకు పెళ్ళవుతుంది . గొల్లపూడి నవల . 7.00
మోహనరాగం . } అవసరాల 6.00
మనం మనుషులం } రామకృష్ణారావు 6.00

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్ విజయవాడ 2